




ఈకాలం వార్త

THE HONEST TELUGU DAILY









శుక్రవారం 03-04-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :155 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : దేవేందర్ నూకల


## మా ప్రభుత్వం పాలనా మంత్రం

# నాగరిక్ దేవో భవ

**- యుడిఎఫ్, ఎల్డీఎఫ్ దోపిడీలతో ప్రజలు విసిగిపోయారు - ఈ సారి కేరళ కేవలం కొత్త ప్రభుత్వాన్నే కాదు, కొత్త వ్యవస్థను కూడా ఎన్నుకుంటోంది - పౌర కేంద్రక ప్రజా సర్వీసులే మా లక్ష్యం - పౌరుడే దేవుడు అనే ప్రాథమిక సూత్రం - ఈ ప్రాతిపదికపైనే తమ ప్రభుత్వం పనిచేస్తోంది - ప్రధాని నరేంద్ర మోడీ**

కేరళలో బీజేపీకి మద్దతు పెరుగుతుందని, తిరువనంతపురం స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధించిన విజయం ఇందుకు నిదర్శనమన్నారు ప్రధాని నరేంద్ర మోడీ. ఈ సారి కేరళ కేవలం కొత్త ప్రభుత్వాన్నే కాకుండా, కొత్త వ్యవస్థను కూడా ఎన్నుకుంటోందని స్పష్టమవుతోందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం కేరళలోని బీజేపీ బూత్ కార్యకర్తలతో వర్చువల్? సమావేశమై ప్రసంగించారు. "ఈ ఎన్నికల్లో బీజేపీ-ఎన్డీఏకు మద్దతు పెరుగుతోంది. తిరువనంతపురం ఒక కొత్త ఒరవడిని సృష్టించింది. ఇప్పటివరకు ఎలాంటి దుష్పరిపాలన జరిగినా, అధికారాన్ని పంచుకోవచ్చని వామపక్ష, కాంగ్రెస్ పార్టీలు రెండూ భావించేవి.





## గ్యారంటీలపై సందేహాలుంటే

# తెలంగాణకు రండి

**- అవినీతి.. కుటుంబ పాలనలో ఒకేలా కేసీఆర్.. విజయన్ కుటుంబాలు - కేంద్ర నిధులు మోడీ కరుణ కాదు ప్రజల హక్కు యూడీఎఫ్ మేనిఫెస్టో విడుదలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

యూడీఎఫ్ ప్రకటించిన గ్యారంటీలపై విమర్శలు చేస్తున్న వారు అవి ఎలా అమలవుతాయో తెలుసుకోవాలంటే తెలంగాణకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో అమలవుతున్న పథకాలను ప్రత్యక్షంగా చూసి.. తమ ట్రాక్ రికార్డు పరిశీలించుకోవచ్చని ఆయన సూచించారు. కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్, ఆయన మంత్రులు తెలంగాణకు వస్తే తాము గ్యారంటీలు ఎలా అమలు చేస్తున్నామో ప్రత్యక్షంగా చూపుతామని సీఎం తెలిపారు.

# సర్ అధికారులను నిర్బంధిస్తారా?



**మేం ఫోన్ చేసినా స్పందించరా? సుప్రీం చీఫ్ జస్టిస్ ఆగ్రహం**

పశ్చిమ బెంగాల్ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ 'సర్' విధుల్లో ఉన్న జ్యుడీషియల్ అధికారులను నిర్బంధించడం తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు.. రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ ఘటనపై సీబీఐ లేదా ఎస్ఐతో దర్యాప్తు జరిపించాలని ఎన్నికల సంఘానికి అత్యున్నత న్యాయస్థానం సూచించింది.

## కాళేశ్వరంపై రాజ్యసభలో కిషన్‌రెడ్డి,

# సురేశ్‌రెడ్డిల వాగ్వాదం



కాళేశ్వరం అంశంపై రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు.

## జిల్లాకో మండలంలో

# సమీకృత భూభారతి

**- ప్రతి జిల్లాలోని 70 గ్రామాల్లో పూర్తి స్థాయి సర్వే**
**- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



రాష్ట్రంలో ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టలు 45రోజుల పాటు పరిశీలించి తర్వాత అవసరమైన మార్పులు, చేర్పులతో జిల్లాకొక మండలంలో ప్రవేశపెడతామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు.

# నా చేతుల్లో ఏం లేదు



జనాగ్రహంవల్లే అధికారుల నిర్బంధం పశ్చిమ బెంగాల్ పిఎం మమతా బెనర్జీ పశ్చిమబెంగాల్లో 'సర్' విధుల్లో ఉన్న జ్యుడీషియల్ అధికారులను నిర్బంధించడంపై తీవ్ర దుమారం రేగుతోంది. దీనిపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ.. అధికారుల నిర్బంధం విషయం తనకు తెలియదన్నారు. ప్రస్తుతం పరిపాలన తన చేతుల్లో లేదని వ్యాఖ్యానించారు.

## ఇకపై రాజధాని

# అమరావతి అజేయం



అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందడం శుభపరిణామమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రజలంతా సంబరాలు చేసుకునే సమయం వచ్చిందన్నారు. "ఇకపై రాజధాని అమరావతి అజేయం. బిల్లుకు మద్దతు పలికిన పార్టీలు, ఎంపీలకు కృతజ్ఞతలు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాకు ధన్యవాదాలు. ఎవరో వచ్చి ఏదో చేస్తారనే అపోహలను ప్రజలు విడిచి పెట్టాలి. రాజధాని అంటే ఇష్టం లేనివాళ్ల మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదు" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.



# ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరింది

అమరావతి బిల్లు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందడం చరిత్రాత్మకమని సీఎం చంద్రబాబు అన్నారు. ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరిందని చెప్పారు. అమరావతికి లభించిన ఈ గౌరవం ప్రతీ ఆంధ్రుడికీ గర్వకారణమన్నారు. అమరావతి ప్రస్థానంలో ప్రతి అడుగులో ప్రధాని మోదీ అండగా నిలిచారని తెలిపారు. రాజధాని రైతులు చేసిన త్యాగం, చూపిన పట్టుదల మరువలేనివని, ఈ విజయం వారికే అంకితమన్నారు. అమరావతే ఇక ఆంధ్రులకు ఏకైక ప్రజా రాజధాని అని చెప్పారు. అమరావతికి చట్టబద్ధత బిల్లు ఆమోదంపై ఉద్దండరాయునిపాలెంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

## కాజీపేట రైల్వే డివిజన్‌ను

# ఏర్పాటు చేయాలి

**కాజీపేట రైల్వే డివిజన్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు భారాస రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లేఖ రాశారు.**



ఈ లేఖను ఆ పార్టీ ఎంపీల బృందం బుధవారం కేంద్రమంత్రికి అందించింది. 'కాజీపేట డివిజన్ ఏర్పాటు చేస్తే దాని పరిధిలోకి ఎక్కువ కిలోమీటర్ల రైల్వే లైన్లు వచ్చే అవకాశముంది. ప్రతిపాదిత కాజీపేట డివిజన్‌లో కాజీపేట-బల్లార్షా, పెద్దపల్లి-నిజామాబాద్, కాజీపేట-ఎర్రుపాలెం, డోర్నకల్-మనుగూరు, సత్తుపల్లి వంటి కీలక మార్గాలను చేర్చడం ద్వారా సుమారు 2వేల ట్రాక్ కిలోమీటర్ల నెట్‌వర్క్‌ను సమర్థంగా నిర్వహించవచ్చు. పెద్దపల్లి-నిజామాబాద్ సెక్షన్‌ను హైదరాబాద్ డివిజన్‌కు బదిలీ చేసే

# మహిళా సాధికారతకు చేదోడుగా ఉచిత బస్సు సౌకర్యం:


- పేద కుటుంబాల ఉపాధికి ఊతమిచ్చిన ఉచిత ప్రయాణం
- ఆర్థిక స్వాలంబన దిశగా మహిళల అడుగులు
- శ్రమశక్తికి వెన్నుదన్నుగా నిలుస్తున్న ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం
- ప్రతిరోజూ 35 లక్షల మంది మహిళలకు లబ్ధి
- రాష్ట్రవ్యాప్తంగా 290 కోట్లకు చేరిన జీరో ఛార్జీ టిక్కెట్లు
- ఉచిత ప్రయాణంతో మహిళలకు రూ. 10,000 కోట్ల ఆదా
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం : మహిళా సాధికారతకు చేదోడుగా ఉచిత బస్సు సౌకర్యం ఎంతగానో తోడ్పడుతుందని, ఈ పథకం పేద కుటుంబాల ఆర్థికాభివృద్ధికి బాటలు వేసిందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల హామీ ఆరుగ్యారెంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన నేపథ్యంలో, గురువారం కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండు ఆవరణలో '99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం మహిళల ఆర్థిక స్వాలంబన దిశగా గొప్ప అడుగు అని, నిత్యం కష్టపడే శ్రమశక్తికి ఇది వెన్నుదన్నుగా నిలుస్తుందని ఆయన కొనియాడారు. ఈ సౌకర్యం వల్ల మహిళలు తమ పనుల నిమిత్తం ప్రయాణించేటప్పుడు ఛార్జీల భారం తగ్గి, ఆ మొత్తాన్ని కుటుంబ అవసరాలకు వినియోగించుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు కూడా ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందని, నిత్యం విధులకు వెళ్లే వారికి ఇది పెద్ద ఊరటనిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రతి రోజూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 35 లక్షల మంది మహిళలు ఈ ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారని వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 290 కోట్ల జీరో ఛార్జి టిక్కెట్లు నమోదయ్యాయని, దీనివల్ల మహిళలకు సుమారు రూ. 10,000 కోట్ల మేర ప్రయాణ ఖర్చులు ఆదా అయ్యాయని వెల్లడించారు. ఈ పథకం మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపిందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత మహిళలకు మార్కెటింగ్, ఇతర ఉపాధి పనులకు వెళ్లేందుకు ఇది ఒక వరమని ఆయన పేర్కొన్నారు. ప్రజాపాలనలో భాగంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం మరింత కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకొని లబ్ధిపొందిన పలువురు మహిళలను ఎమ్మెల్యే శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కందుల భాస్కర్, వంగ వెంకట్, డిపో మేనేజర్ రాజ్య లక్ష్మి, డిప్యూటీ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, సిబ్బంది వై నాగేశ్వర్ రావు, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ డంపింగ్ యార్డ్ రద్దు చేయాలి సీఎంకు లేఖ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అఖిలపక్ష కమిటీ, హుజురాబాద్ ప్రాంత ప్రజల వినతి



హుజురాబాద్ పరిసర ప్రాంతంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. సిర్సపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గత ప్రభుత్వ కాలంలో ప్రజల అభిప్రాయానికి భిన్నంగా ఈ డంపింగ్ యార్డ్ ఏర్పాటు కోసం భూమి కేటాయించారని తెలిపారు. సర్వే నంబర్ 496లో 23.20 గుంటలు, సర్వే నంబర్ 270లో 1.20 గుంటలు కలిపి మొత్తం 25 ఎకరాలు ఈ ప్రాజెక్ట్‌కు కేటాయించినట్లు వెల్లడించారు.కరీంనగర్, వరంగల్ తదితర మున్సిపాలిటీల నుంచి చెత్త, వ్యర్థాలను తీసుకువచ్చి ఈ డంపింగ్ యార్డ్ అండ్ ఎనర్జీ ప్లాంట్‌లో వేయడం జరగనుందని పేర్కొన్నారు. అయితే హుజురాబాద్ పరిసర ప్రాంతాల్లో దాదాపు 50 వేల మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారని, ఈ వ్యర్థాలను కాల్చడం వల్ల గాలి కాలుష్యం పెరిగి ప్రజలు అనేక రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.డంపింగ్ యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో గత పది రోజులుగా నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయని, ప్రతి రోజు వేలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ప్రజల ఆరోగ్యాన్ని, అభిప్రాయాన్ని గౌరవించి డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని హుజురాబాద్ ప్రాంత ప్రజలు ముఖ్యమంత్రిని వేడుకుంటున్నారు.

# ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల
- ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక గ్రామసభల్లో పాల్గొన్న కొత్వాల

నమస్తే ఇందూర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 2

ప్రజాసంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నదని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక) లో భాగంగా గురువారం పాల్వంచ మండలం పరిధిలోని నాగారం, బసవతారక కాలనీలలో జరిగిన గ్రామ సభలలో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా బసవతారక కాలనీ గ్రామ సభలో కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంఅన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధి చేపడుతున్నదన్నారు. ఆరు గ్యారంటీలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలు గ్యాస్ సబ్సిడీ పథకం, సన్న రకం ధాన్యం కొనుగోలుకు క్వింటాకు 500 రూపాయలు బోనస్, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు, త్వరలో కొత్త పెన్షన్ ల పంపిణి, కొత్త రేషన్ కార్డుల పంపిణి, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ల మంజూరు వంటి పథకాలు ప్రజలకు అందిస్తున్నదని కొత్వాల అన్నారు. త్వరలో ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం, ఇంటర్మీడియట్ వరకు అల్పాహారం పథకం, మధ్యాహ్న భోజన పథకం వంటి పథకాలు చేపట్టబోతున్నదన్నారు. ప్రజలు కాంగ్రెస్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎం డి ఓ నారాయణ, బసవతారక కాలనీ సర్పంచ్ జర్పుల కాశమ్మ, ఉప



సర్పంచ్ భాగ్యమ్మ, నాగారం సర్పంచ్ దారావత్ స్వప్న, ఉప సర్పంచ్ రంజిత్, స్పెషల్ ఆఫీసర్, మిషన్ భగీరథ ఏ ఈ మహేశ్వరీ, పంచాయతీ కార్యదర్శి అజ్మీరా రాంబాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, చల్లా వెంకన్న, జర్పుల వెంకన్న, వార్డు సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

# వార్డుసభను కౌన్సిలర్ ఇంట్లో నిర్వహించడం చట్ట విరుద్ధం

- యూత్ కాంగ్రెస్ నేత బుడిగె శ్రీకాంత్



యూత్ కాంగ్రెస్ జమ్మికుంట అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, మున్సిపల్ చట్టం ప్రకారం వార్డు సభలు తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలు, వార్డు సమీక్షా కేంద్రాలు వంటి బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించబడాలి అని తెలిపారు.

శ్రీకాంత్ మాట్లాడుతూ, జమ్మికుంట మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ పొనగంటి రాము ఇంట్లో వ్యక్తిగత స్థలంలో వార్డుసభను నిర్వహించడం వల్ల పారదర్శకత లేకుండా, ప్రజల హక్కులు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. "వార్డుసభలో ప్రజలు స్వేచ్ఛగా పాల్గొని తమ సమస్యలను తెలియజేయగలిగే అవకాశం ఉండాలి. ఇలాంటి వ్యక్తిగత స్థలంలో సమావేశాలు నిర్వహించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని" ఆయన అన్నారు.అతని అభిప్రాయంలో, వార్డుసభలు రాజకీయేతర, అందరికీ సులభంగా చేరగల ప్రభుత్వ భవనాల్లో, పాఠశాలల్లో, కమ్యూనిటీ హాళ్లలో నిర్వహించబడాలి. ఇది అభివృద్ధి ప్రక్రియలో మొదటి అడుగుగా ఉండాలి. చట్టపరంగా సరైన ప్రదేశంలో సభలు జరగకపోవడం కౌన్సిలర్ పై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, మరియు తిరిగి చట్టబద్ధంగా సభను ఏర్పాటు చేయాలని ప్రజలకు సూచించారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన :మంత్రి అడ్లూరి.

గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.



జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ శివారులో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ధర్మపురి పట్టణానికి చెందిన ముగ్గురు యువకులు మరణించగా మృతుల కుటుంబాలను గురువారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ముగ్గురు యువకుల కుటుంబాలను మంత్రి పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఆదుకుంటామని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి పోలీసులకు అధికారులకు సూచించారు.ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులను మంత్రి లక్ష్మణ్ కుమార్ పరామర్శించారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని మంత్రి ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు. మంత్రి వెంట జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ తో పాటు ధర్మపురికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# శ్రీ. సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న అదనపు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్



కొత్తగూడెం :గురువారం నాడు శ్రీ సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని అదనపు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ ఆద్వర్యంలో జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్ ఐ.డి.ఒ.సి. భద్రాద్రి కొత్తగూడెం నందు ఉ॥11:00 ని॥లకు కార్యక్రమము ఏర్పాటు చేసినారు. శ్రీ. సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ చిత్రపటమునకు పూల మాలను వేసి కార్యక్రమమును ప్రారంభించినారు, తదుపరి శ్రీ సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ జీవిత చరిత్ర మన పిల్లల, భావితరాల వారికి తెలియజేయాలని కులవృత్తిని ప్రోత్సహకరంగా సాగే సూచనలు చేయడం జరిగినది. ప్రభుత్వం అందించే.ఫలాలను గ్రామ స్థాయి వరకు సమాచారం అందించాలని తెలియజేసినారు. ఈ కార్యాక్రమంలో బండి రాజుగౌడ్ ,బుర్ర ధన్రాజ్ కమ్మగారని శంకర్ గౌడ్ ,పాసినివెంకన్నగౌడ్ ,బొమ్మగాని రమేష్ గౌడ్ ,లక్ష్మీనారాయణ గౌడ్ ,సరేష్ గౌడ్ ,శ్రీమతి పి. విజయలక్ష్మి, కన్వీనర్ /జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, కార్యాలయ సిబ్బంది కార్యాక్రమంలో పాల్గొన్నారు. తదుపరి పలువురు బి.సి. నాయకులు ప్రసంగించినారు,

# కరీంనగర్‌లో లయన్స్ కంటి ఆసుపత్రికి కొత్త ట్రస్ట్ బోర్డు

- రేకుర్తి కేంద్రంగా సేవల విస్తరణకు సంకల్పం





కరీంనగర్ రేకుర్తి ప్రాంతంలో సేవలందిస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మడేకర్ చారిటబుల్ కంటి ఆసుపత్రికి కొత్త ట్రస్ట్ బోర్డు సభ్యులను నియమించారు.ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా ప్రకాష్ హోల్లా, కార్యదర్శిగా ఇంజినీర్ కోల అన్నారెడ్డి, ఖజాంచీగా బొమ్మ పవన్ కుమార్, ఉపాధ్యక్షుడిగా చిదుర సురేష్ నియమితులయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కొండ వేణు మూర్తి, డా. టి. మురళీధర్ రావు ఉన్నారు.ఈ సందర్భంగా ట్రస్ట్ బోర్డు సభ్యులు మాట్లాడుతూ, పేద అవసరమైన వర్గాలకు నాణ్యమైన కంటి వైద్య సేవలను తక్కువ ఖర్చుతో అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.ఆసుపత్రి ద్వారా మరిన్ని ఉచిత కంటి పరీక్షా శిబిరాలు నిర్వహించడం, గ్రామీణ ప్రాంతాల్లో సేవలను విస్తరించడం, కంటి ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు.లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు నూతన ట్రస్ట్ బోర్డుకు అభినందనలు తెలియజేసి, వారి నాయకత్వంలో సేవా కార్యక్రమాలు మరింత విస్తరిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# 30 అడుగుల రోడ్డు కొరకు సారపాక మేజర్ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ కి వినతి పత్రం

బూర్గంపాడు మండలం సారపాక గ్రామ పరిధిలోని రామభద్ర ఐటిఐ కాలేజీ వద్ద నుండి గాంధీనగర్ కాలనీకి వెళ్లే బిటి రోడ్డు వేయించడం కోసం గ్రామసభలో సారపాక గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ సమక్షంలో ప్రత్యేక అధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ 30 అడుగుల నిర్మాణం జరిగితే విద్యార్థుల కి రైతులకు మూడు కాలానిల ప్రజలకు ఎంతో సౌకర్య వంతంగా ఉంటుంది రోడ్డు కోసం గతంలో కూడా ఐటీడీఏ పీవో కి కూడా రోడ్డు కోసం పలుమార్లు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డు నిర్మాణం చేపట్టవలసిందిగా కోరుతూ చుక్కపల్లి బాలాజీ బిజెపి జిల్లా నాయకులు పేరాల శ్రీనివాస్ సిపిఐ జిల్లా నాయకులు



## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ప్రకటించిన పథకాలు అందించడానికి నేను నా శాయశక్తుల ప్రయత్నిస్తాను : పదవ వార్డ్ కౌన్సిలర్ మిండ హరిబాబు



అశ్వారావుపేట మునిసిపాలిటీ పరిధిలోని అల్లూరి సీతారామరాజు నగర్ 10 వార్డు లోని సమస్యలు, వాటి పరిష్కారం గురించి ఆ వార్డు కౌన్సిలర్ మిండ హరిబాబు అధ్యక్షతన వార్డు సభ నిర్వహించారు ఇందులో భాగంగా వార్డులోని ప్రజలు అందరు పాల్గొని గృహాలు లేని వారు ఇందిరమ్మ ఇళ్ళ కోసం, స్థలం కూడా లేని నిరుపేదలు స్థలం కోసం , రేషన్ కార్డులు లేనివారు కొత్త కార్డులు కోసం, వృద్ధులు,వితంతువులు పింఛన్ కోసం దరఖాస్తులు వార్డు కౌన్సలర్ మిండ హరిబాబు కి అందజేశారు, కౌన్సిలర్ మాట్లాడుతూ అర్హులు అయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ప్రకటించిన పథకాలు అందించటానికి నేను నా శాయశక్తులా ప్రయత్నిస్తాను అని, త్రాగునీరు, విద్యుత్ దీపాలు, డ్రైనేజీ, పా రిశుధ్యం పై హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్నీ విజయవంతం చేశారు.

## నారాయణపురం గ్రామ సభలో ఇందిరమ్మ లబ్ధిదారులు సంతోషాలు..



అశ్వారావుపేట నియోజకవర్గం,అశ్వారావుపేట మండలం నారాయణపురం పంచాయతీ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రణాళిక లో భాగం గా నారాయణపురం సర్పంచ్ మడకం కుమారిఆంధ్రయ్య అధ్యక్షత గ్రామ సభ నిర్వాహించడశీ జరిగినధి .ఈ గ్రామ సభలో కుమారి మట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో పోంధుపరచిన కళ్యాణలక్ష్మి , రైతుభరోసా,సంవత్సరం కి 6 గ్యాస్ సిలిండర్లు,గృహలక్ష్మి మహాలక్ష్మి,వృద్ధాప్య,వికలాంగుల, పింఛన్లు పెంపు ,10లక్షలు రూపాయలు రాజీవ్ ఆరోగ్యశ్రీ గురించి మాట్లాడుతూ.. 99 రోజుల ఈ కార్యక్రమం లో గ్రామం నుండి ఇంద్రమ్మ లబ్దిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ాా1 లిస్ట్ నుండి ాా3 కి మార్చబడిన వారిని కూడా అర్హులు ఉండినట్లయితే సెకండ్ లిస్టులో వారికి కూడా ఇల్లు వచ్చే విధంగా సర్పంచ్ కుమారి హామీ ఇవ్వడం జరిగింది. మరియు గ్రామంలో ఉన్న మౌలిక సదుపాయాలపై గ్రామస్తులు స్పందించడంపై వాటికి తగిన చర్యలు తీసుకుంటామని ఉప సర్పంచ్ ఆకులు శీను మాట్లాడడం జరిగింది. పంచాయతీలో ఉన్నటువంటి స్కూలు అంగన్వాడీలు మరియు ఏఎన్ఎంలు

## గ్యార లక్ష్మి సాయిలు కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్..



కామారెడ్డి నియోజకవర్గంలోని పాల్వంచ మండలం పోతారం గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గ్యార లక్ష్మి ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆమె కన్నుమూయడం జరిగింది.ఆమె మరణానంతరం అవయవదానం చేయాలనే మహోన్నత నిర్ణయం వారి కుటుంబ సభ్యులు తీసుకోవడం ద్వారా గ్యార లక్ష్మి మరణానంతరం కూడా పలువురికి ప్రాణదానం చేసి వారిలో సజీవంగా ఉన్నారన్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పోతారం గ్రామానికి చేరుకుని గ్యార లక్ష్మి భర్త సాయిలు కుటుంబ సభ్యులను పరామర్శించారు.అవయవదానం చేయడం ద్వారా ఇతరులకు జీవితం అందించిన వారి కుటుంబ నిర్ణయం అత్యంత ప్రేరణాత్మకమని, ప్రతి ఒక్కరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని షబ్బీర్ అలీ అన్నారు. ఇటువంటి మహత్తర సేవలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, గ్యార లక్ష్మి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కఠిన సమయంలో ప్రభుత్వం పార్టీ తరఫున అవసరమైన సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.

# విద్య,వైద్యం సంక్షేమంతో గ్రామాభివృద్ధి సాధ్యం :జిల్లా కలెక్టర్ అంకిత్

**- గ్రామసభలతో ప్రజాపాలన ప్రజలకు చేరువవుతోంది**
**- ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా గ్రామసభల నిర్వహణ**
**- విద్య, వైద్యం, సంక్షేమంతో గ్రామాభివృద్ధి సాధ్యం.. జిల్లా కలెక్టర్ అంకిత్.**



కొత్తగూడెం:ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లావ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో భాగంగా అశ్వాపురం గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన గ్రామసభకు జిల్లా కలెక్టర్ అంకిత్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రగతిని ప్రజలకు వివరించడమే కాకుండా గ్రామ, వార్డు స్థాయిలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. గ్రామసభలను పండగ వాతావరణంలో నిర్వహించేలా ప్రభుత్వం యంత్రాంగానికి మార్గదర్శకాలు జారీ చేసినట్లు చెప్పారు.ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి అవగాహన కల్పించే వేదికగా ఈ గ్రామసభలు ఉపయోగపడతాయని అన్నారు . ముఖ్యంగా రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, సన్నరకం వడ్లకు బోనస్, చేయూత పింఛన్లు, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి పథకాలను గ్రామ, వార్డు స్థాయిలో విస్తృతంగా వివరిస్తున్నట్లు తెలిపారు. త్వరలో ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అల్పాహారం వంటి కొత్త పథకాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.క్షేత్రస్థాయిలో పథకాల అమలులో పారదర్శకత కోసం గ్రామస్థాయిలో పెండింగ్ దరఖాస్తులు, అర్హతలు, అవసరమైన ధృవీకరణ పత్రాల వివరాలను తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు.గ్రామాభివృద్ధికి విద్య ముఖ్యమని పేర్కొన్న కలెక్టర్, పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందేలా నిరంతర పర్యవేక్షణ అవసరమని తెలిపారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలన్నారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు గ్రామసభల్లో పాల్గొని సమస్యలను చర్చించాల్సిన అవసరం ఉందన్నారు.వైద్య సేవల ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు.అశ్వాపురం గ్రామంలో అమలు చేసిన పథకాల వివరాలను వెల్లడిస్తూ,రైతు భరోసా కింద 1,369 మందికి రూ. 2.34 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు కింద 58 మందికి రూ. 2.90 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా రూ. 75.58 కోట్లు వ్యయం చేసినట్లు తెలిపారు .గ్యాస్ సబ్సిడీ కింద 1,000 మందికి రూ. 20.11 లక్షలు, చేయూత పింఛన్ల ద్వారా 803 మందికి రూ. 19.33 లక్షలు అందించినట్లు తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా 1,156 మంది లబ్ధి పొందినట్లు చెప్పారు.కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ కింద 153 మందికి రూ. 82.09 లక్షలు, 1,235 రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ ద్వారా రూ. 585.69 లక్షలు, వడ్డీ లేని రుణాలుగా రూ. 28.14 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల లబ్ధిదారుల పేర్లను సభలో చదివి వినిపించి, వాటి అమలుపై ప్రజల అభిప్రాయాలను స్వీకరించారు.ఔగ్రామసభల్లో స్థానిక సమస్యలపై చర్చించి, ప్రాధాన్యత క్రమంలో వాటి పరిష్కారానికి తీర్మానాలు చేయాలని సూచించారు. ఈ వివరాలను ప్రత్యేక రిజిస్టర్లలో నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదించాలన్నారు.గ్రామస్థాయిలో ప్రజల ఫిర్యాదులను స్వీకరించేందుకు ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ప్రత్యేక ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ సవర్లాల్, ఉప సర్పంచ్ తుళ్లూరు ప్రకాష్, , మండల ప్రత్యేక అధికారి ఇంతియాజ్ ఖాన్, ఎంఈఓ వీరాస్వామి, తాసిల్దార్, అన్ని శాఖల అధికారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా కళాకారుల ఆందోళన

హుజురాబాద్ పరిసరాల్లో ప్రతిపాదిత వేస్ట్ టు ఎనర్జీ డంపింగ్ యార్డ్ రద్దు కోరుతూ నిరసనలు ఉధృతమవుతున్నాయి. గత పది రోజులుగా వేస్ట్ టు ఎనర్జీ వ్యతిరేక ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో ఆందోళనలు కొనసాగుతున్నాయి.ఈ నేపథ్యంలో గురువారం హుజురాబాద్ కళాకారులు విష్ణు దాసు గోపాల్ రావు నాయకత్వంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి నిరసన తెలిపారు. అనంతరం కళాకారుల బృందం ఆటపాటల ద్వారా ప్రజలను చైతన్యపరుస్తూ డంపింగ్ యార్డ్ ప్రమాదాలపై అవగాహన కల్పించింది.పోరాట సమితి నాయకులు వంగల హనుమంత గౌడ్, చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ వల్ల పర్యావరణానికి తీవ్రమైన నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యర్థాలు కుళ్లిపోవడంతో హైడ్రోజన్ సల్ఫైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి విషవాయువులు విడుదలై వాతావరణం కలుషితం అవుతుందని పేర్కొన్నారు.దీంతో ఊపిరితిత్తుల వ్యాధులు, మెదడు సంబంధిత సమస్యలు, కలరా, డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని తెలిపారు. హుజురాబాద్‌కు సమీపంలోని సుమారు 20 కిలోమీటర్ల పరిధిలోని ప్రజలు ఆరోగ్యపరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముందని అన్నారు.ప్రజలను ఇబ్బందులకు గురి చేసే ఈ ప్రాజెక్టును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు స్పందించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి సమస్యను తీసుకెళ్లాలని



కోరారు. డంపింగ్ యార్డ్ రద్దుపై స్పష్టమైన హామీ వచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో బుర్ర నటరాజ్, ఆవునూరి సుధాకర్, పల్కల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, తులసి లక్షణామూర్తి, సందేల వెంకన్న, తునికి సమ్మయ్య, తాళ్లపల్లి అమరేందర్, ఒంటెల రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు

ఈరోజు 17వ డివిజన్‌లో వార్డు సభ ఘనంగా నిర్వహించడం జరిగింది.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర గీతంతో ప్రారంభమైంది.ఈ సందర్భంగా 17వ డివిజన్ కార్పొరేటర్ అనుము స్వరూప రాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న పథకాలను వివరించారు.ఆయన మాట్లాడుతూ పేదవారి సంతింటికల ఇందిరమ్మ ఇళ్లు,ఆహార భద్రత కార్డులు,?500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్,?10 లక్షల ఆరోగ్యశ్రీ వైద్యం,రైతు భరోసా ద్వారా సన్న ధాన్యానికి క్వింటాలుకు ?500 బోనస్,మహిళలకు వడ్డీ లేని



రుణాలు,ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం,పిల్లల డైట్ ఛార్జీలను 40% పెంపు, గడిచిన రెండు సంవత్సరాలలో 70 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు.ప్రతి పేదవాడి పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీ వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.రామగుండం ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే గారి సహకారంతో దాదాపు ?1000 కోట్ల నిధులతో విద్య, వైద్యం, పరిశ్రమలు, వ్యాపారం, ఆధ్యాత్మికత మరియు స్కిల్ డెవలప్‌మెంట్ రంగాలలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు.17వ డివిజన్‌లో ఇప్పటికే సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, ఎలక్ట్రికల్ పోల్స్, స్ట్రీట్ లైట్స్, హైమాస్ లైట్స్ వంటి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు మెరుగు రాజేశం మైనార్టీ సెల్ అధ్యక్షులు పాషా ఇరికి మహేష్ దొప్ప వనిత ఇరికి రాజేశ్వరి కుర్ర జంపాలు బచ్చలి సదానందం బచ్చలి రవి =జూ నాగమణి సరిత లీల పద్మ సుజాత శ్రీలత అధికారులు, నాయకులు మరియు డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మందమర్రి లో 15వ వార్డులో ప్రజా పాలన వార్డు సభ ప్రారంభం

మందమర్రిలోని ఈరోజు 15 వ వార్డ్ స్టేషన్ రోడ్డు ఏరియాలో ప్రజా పాలన ప్రారంభించారు దీనికి వార్డ్ కాంగ్రెస్ నాయకులు ప్రజలకు ప్రజా ప్రజాపాలన యొక్క పథకాలు గురించి వివరించారు అలాగే ఈ పథకం పేద ప్రజలందరూ లబ్ధి పొందాలని ఇంతకుముందు ఎలాంటి లబ్ది పథకాలు పొందని వాళ్ళు ఇప్పుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వార్డ్ కాంగ్రెస్ నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వార్డ్ కాంగ్రెస్ నాయకులు గోనే గోవర్ధన్ పోల్ సంపత్ కుండే రామకృష్ణ వెంకటేశ్వర్లు సముద్రాల సంపత్ తదితరులు పాల్గొన్నారు





# బైకర్‌లో నాది ఓ వారధిలాంటి పాత్ర

జయాపజయాలతో సంబంధం లేకుండా తెరపై మెరుస్తుంటుంది కథానాయిక మాళవిక నాయర్. పరిధి, ప్రాధాన్యంతో సంబంధం లేకుండా చాలా సినిమాల్లో కీలకమైన, నటనకు ఆస్కారం ఉన్న పాత్రలు చేసి మెప్పించారామె. ఇటీవల 'బైకర్'లో శర్వానంద్‌కు జోడీగా నటించారు. ఈ చిత్రం ఈ నెల 3న ప్రేక్షకుల ముందుకొస్తున్న సందర్భంగా మాళవిక నాయర్ బుధవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు.

మీరు ఆచితూచి సినిమాలు చేస్తుంటారు. 'బైకర్' సినిమాతో మీ ప్రయాణం ఎలా మొదలైంది?

ప్రతీసారీ ఓ కొత్త పాత్ర చేయాలన్నదే నా తపన. అలాంటి పాత్రలు వచ్చినప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోను. 2024 ఏప్రిల్‌లో దర్శకుడు అభిలాష్ 'బైకర్' కథ చెప్పారు. చాలా నచ్చింది. తను కథని, పాత్రల్ని తీర్చిదిద్దిన విధానంతోపాటు, ఇది భారతీయ తొలి మోటోక్రాస్ సినిమా కావడంతో ఈ చిత్రం చేయాలని నిర్ణయించుకున్నా.

**ఇందులో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

కథలో ఓ వారధిలాంటి పాత్ర నాది. ఒక క్రీడాకారుడి జీవితంలో కుటుంబం పాత్ర చాలా కీలకం. ఏ నిర్ణయమైనా సరే, తన భాగస్వామితో కలిసే తీసుకుంటుంటారు. అలాంటి కీలకమైన భాగస్వామి పాత్రని ఇందులో నేను పోషించా. కథ మూడు కాలాల్ని ప్రతిబింబిస్తూ సాగుతుంది. ఎప్పటికప్పుడు పరిణతి చూపిస్తూ... నటించడానికి ఆస్కారం ఉన్న ఈ పాత్ర సినిమాపై చాలా ప్రభావం చూపిస్తుంది. ఇంతకంటే నా పాత్ర గురించి ఎక్కువ చెప్పకూడదు.

**కథానాయకుడు శర్వానంద్‌తో కలిసి తెరను పంచుకున్నారు కదా. ఆయన గురించి, ఆయన నటన గురించి ఏం చెబుతారు?**

వ్యక్తిగతంగా నాకూ, శర్వానంద్‌కూ చాలా సారూప్యతలు ఉన్నాయి. ఇద్దరం ఎక్కువగా మాట్లాడేవాళ్లం కాదు. నిశ్శబ్దంగా ఎవరి పని వాళ్లు చేసుకుంటూ వెళ్లిపోతుంటాం. కానీ సినిమాలో మా ఇద్దరి మధ్య మంచి కెమిస్ట్రీ కుదిరింది. సెట్‌లో తను అక్కడికక్కడే ప్రదర్శించే టైమింగ్ నాకు చాలా బాగా నచ్చుతుంది. శర్వానంద్‌తోపాటు, సీనియర్ హీరో రాజశేఖర్‌తో కలిసి నటించడం మంచి అనుభవం. అంత సీనియర్ అయినా, సెట్‌లో అందరితోనూ సన్నిహితంగా మెలుగుతుంటారు. తండ్రీ తనయుల మధ్య భావోద్వేగం ఈ సినిమాకి కీలకం. దర్శకుడు అభిలాష్ రెడ్డి ఎంతో స్పష్టత ఉన్న దర్శకుడు. యు.వి.క్రియేషన్? సంస్థ సినిమాని ప్రేమించి చేస్తుంది.

**ఈ సినిమా ప్రయాణంలో మీకెదురైన సవాళ్లు ఎలాంటివి?**

మోటోక్రాస్ క్రీడను చిత్రీకరించడం చాలా కష్టం. మూడు కాలాల్ని ప్రతిబింబిస్తూ సాగే పాత్రకి తగ్గట్టుగా వైవిధ్యం ప్రదర్శించడమే ఈ సినిమాలో నాకెదురైన ప్రధానమైన సవాల్. యువతరానికి కావల్సినంత స్ఫూర్తితోపాటు, మనసుల్ని హత్తుకునేలా భావోద్వేగాల్ని, క్రీడల్లో సహజంగా కనిపించే థ్రిల్‌ని పూర్తిస్థాయిలో పంచే చిత్రమిది. సంగీతంపరంగా, సాంకేతికంగా సినిమా మంచి కిక్ ఇస్తుంది. ప్రెట్టీ బేబీ పాట, శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీని ప్రేక్షకులు మరింతగా ఆస్వాదిస్తారు.

**కథానాయికగా మీ ప్రయాణంపై సంతృప్తిగా ఉన్నారా?**

ప్రేక్షకుల కోణంలో ఆలోచించి కథల్ని ఎంపిక చేసుకుంటుంటా. అదే సమయంలో వ్యక్తిగతంగా నాకూ కనెక్ట్ అయ్యే పాత్రల్లో నటిస్తున్నా. అటు ప్రేక్షకులకూ, ఇటు నాకూ నచ్చే సినిమాలు చేయడం కంటే సంతృప్తి ఇంకేం ఉంటుంది? ఇలాగే మరిన్ని మంచి పాత్రలు చేయాలన్నదే నా కోరిక.

# వివేక్ ఆత్రేయతో బాలయ్య భారీ ప్రాజెక్ట్.. పవర్‌ఫుల్ టైటిల్ ఫిక్స్?



నటసింహం నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. గత మూడేళ్ళలో 'అఖండ', 'వీర సింహారెడ్డి', 'భగవంత్ కేసరి', 'డాకు మహారాజ్', 'అఖండ 2' వంటి సినిమాలతో ప్రేక్షకుల్ని అలరించారు. ఇప్పుడు అంతకుమించి అనేలా బాలయ్య తన నెక్స్ట్ సినిమాలు లైన్?లో పెట్టేశాడు. ఇప్పటికే, 'వీర సింహారెడ్డి' మూవీని తెరకెక్కించిన గోపి చంద్ మలినేనితో 'చీదీఖ111' స్టార్ట్ చేశాడు. ప్రస్తుతం వరుస షూటింగ్ షెడ్యూల్స్?తో బిజీగా గడుపుతున్నారు.

**NBK112 -- కీలక అప్డేట్!**

మరోవైపు బాలయ్య కోసం కథలు రెడీ చేస్తున్నారు తెలుగు దర్శకులు. ఇందులో భాగంగా మొదట కన్ఫామ్ అయ్యేది.. సరిపోదా శనివారంతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ సినిమా. ఆ తర్వాత హరీష్ శంకర్, 'మార్కో' డైరెక్టర్ హనీఫ్ అదేని, కొరటాల శివ లైన్?లో ఉన్నట్లుగా టాలీవుడ్?లో క్రేజీ టాక్. ఈ క్రమంలోనే 'చీదీఖ112' టైటిల్ రివీల్ అయింది.

**NBK112 ' టైటిల్:**

యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ-నటసింహం బాలకృష్ణ కాంబోలో 'చీదీఖ112' ప్రాజెక్ట్ తెరకెక్కనుందని సమాచారం. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనున్న ఈ చిత్రం మాస్-క్లాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉండనుందని తెలుస్తోంది. లేటెస్ట్?గా ఈ సినిమాకు 'కురుక్షేత్రం' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లుగా సినీ వర్గాల్లో వినిపిస్తుంది.మహాభారత నుంచి స్ఫూర్తి పొందిన యాక్షన్ డ్రామాగా ఉండనుందని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. కథలో ప్రధాన పాత్రలు గంభీరంగా, బలమైన వ్యక్తిత్వాలతో డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. మహాభారతంలోని కీలక పాత్రల తరహాలో ప్రతి క్యారెక్టర్‌కు ప్రత్యేకమైన ప్రాధాన్యం ఉంటుందని టాక్. బాలకృష్ణ ఇమేజ్‌కు తగ్గట్టుగా మాస్ ఎలిమెంట్స్‌ను హైలైట్ చేస్తూనే, పవర్‌ఫుల్ డైలాగ్స్‌కు ప్రాధాన్యం ఇచ్చినట్లు సమాచారం. ఇదే సమయంలో, ఆత్రేయ తనకు ప్రత్యేకమైన స్టైలిష్ స్క్రీన్‌ప్లే మరియు క్లాస్ ట్రీట్‌మెంట్‌తో సినిమాను కొత్తగా ప్రెజెంట్ చేయబోతున్నారని తెలుస్తోంది. మాస్-క్లాస్ మిక్స్‌గా రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే ఛాన్స్ ఉంది. ఏదేమైనా, 'సరిపోదా శనివారం'తో వంద కోట్ల బాక్సాఫీస్ విజయాన్ని అందుకున్న వివేక్ ఆత్రేయ, బాలకృష్ణను కొత్త లుక్‌లో ఎలా ప్రెజెంట్ చేస్తాడన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.

# వేసవిలో పేట్రియాట్

మలయాళ అగ్రహీరోలు మమ్ముట్టి, మోహన్‌లాల్ కలిసి సందడి చేయబోతున్న చిత్రం 'పేట్రియాట్'. మహేశ్ నారాయణన్ దర్శకత్వం వహిస్తున్నారు. నయనతార కథానాయికగా నటిస్తోంది. ఈ నెల 23నే ఈ సినిమా రాబోతున్నట్లు ఇప్పటికే వెల్లడించింది చిత్రబృందం. కానీ కొన్ని కారణాలతో దీన్ని వేసవి సందర్భంగా మే 1న థియేటర్లలోకి తీసుకురాబోతున్నారు. బుధవారం ఈ విషయాన్ని తెలుపుతూ సామాజిక మాధ్యమాల వేదికగా ఓ పోస్ట్ పెట్టింది చిత్రబృందం. దేశభక్తి నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఈ చిత్రంలో ఫహాద్ ఫాజిల్, రేవతి తదితరులు కీలక పాత్రల్లో అలరించనున్నారు.




**- సంగీత ప్రపంచంలోకి మోహన్‌లాల్?**

వైవిధ్యమైన పాత్రల్ని ఎంచుకుంటూ ప్రేక్షకుల్ని అలరిస్తుంటారు మలయాళ అగ్రహీరో మోహన్‌లాల్. ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్న ఆయన ఖాతాలో దర్శకుడు ప్రియదర్శన్ తెరకెక్కిస్తున్న చిత్రం కూడా ఉంది. గతేడాది ప్రకటించిన ఈ సినిమా చిత్రీకరణను ఈ సంవత్సరం డిసెంబరు నెలాఖరులో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. "దర్శకుడు ప్రియదర్శన్ 100వ సినిమా ఇది. అందుకే దీన్ని తన కెరీర్‌లోనే ప్రత్యేకంగా నిలిచిపోయేలా తీర్చిదిద్దాలని ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఇంకా పేరు ఖరారు కానీ ఈ చిత్రం సంగీత ప్రపంచంలోని తండ్రీ కొడుకుల సంబంధాన్ని అన్వేషిస్తుంది. వారి మధ్య విభేదాలు, అహం, ఘర్షణల చుట్టూ తిరుగుతుందీ సినిమా" అని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. మరి యాక్షన్ సీక్వెన్స్‌తో అదరగొట్టే మోహన్‌లాల్.. ఈ సంగీత ప్రపంచంలో ఎలాంటి మ్యాజిక్ చేస్తారో చూడాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# 'సూపర్ గర్ల్' ప్రతీకారం తీర్చుకుంటుందా?

ఈ విశ్వంలో నీకున్న స్థానమేంటో తెలుసుకో అంటూ 'సూపర్ గర్ల్'కి సవాల్ విసురుతున్నాడు ప్రతినాయకుడు. మరి ఆ సవాల్‌కి ఆమె ఎలా సమాధానమిచ్చిందో తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందే. పలు సూపర్ హీరో కథలతో ప్రపంచ సినీప్రియుల్ని అలరించిన డీసీ స్టూడియోస్, వార్నర్ బ్రదర్స్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రమిది. క్రెయిగ్ గిల్లెస్పీ దర్శకత్వం వహిస్తున్నారు. హాలీవుడ్ తార మిల్లీ ఆల్కాక్ కథానాయిక. ఈ ఏడాది జూన్ 26న థియేటర్లలోకి రానుందీ చిత్రం. ఈ నేపథ్యంలోనే ప్రచార కార్యక్రమాల్లో భాగంగా తాజాగా మరో ట్రైలర్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసింది



చిత్రబృందం. ఇందులో సూపర్ గర్ల్‌గా కనిపిస్తూ తన సాహసాలు, యాక్షన్ సీక్వెన్స్‌తో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది మిల్లీ. భూమికి దూరంగా వేరే లోకాల్లో తిరుగుతూ.. తన కుటుంబాన్ని చంపిన వారిపై ప్రతీకారం తీర్చుకోవాలని సూపర్ గర్ల్ చేసే పోరాటం చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని ట్రైలర్‌తో స్పష్టం చేసింది చిత్రబృందం. జాసన్ మొమోవా, డేవిడ్ తదితరులు కీలక పాత్రల్లో మెరవనున్నారు.



# భవిష్యత్ ప్రపంచంలో ప్రేమ

ప్రదీప్ రంగనాథన్ కథానాయకుడిగా... విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ'. కృతిశెట్టి కథానాయిక. ప్రముఖ కథానాయిక నయనతార నిర్మించారు. ఎస్.జె.సూర్య, యోగిబాబు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని ఈ నెల 10న శ్రీ పద్మిని సినిమాస్ సంస్థ తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. ఈ సందర్భంగా ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి టీజర్‌ని విడుదల చేశారు. 'ప్రపంచం ఎక్కడికో వెళ్లిపోయింది. మనం ఇప్పుడు 2040లో ఉన్నాం. కానీ ఒకడు లేని ఒక విషయాన్ని ఉందని అంటున్నాడు...' అంటూ మొదలైన టీజర్ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది. భవిష్యత్ ప్రపంచం నేపథ్యంలో సాగే ఓ ప్రేమకథతో రూపొందిన చిత్రమిది. ఈ చిత్రానికి సంగీతం: అనిరుధ్, ఛాయాగ్రహణం: రవివర్మన్.




# స్వాతంత్ర బాబు పాత్రలో...

సూపర్‌స్టార్ కృష్ణ మనవడు జయకృష్ణ ఘట్టమనేని కథానాయకుడిగా పరిచయం అవుతున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. రవీనా టాండన్ కుమార్తె రాషా థడానీ కథానాయిక. మోహన్‌బాబు కీలక పాత్రని పోషిస్తున్నారు. అజయ్ భూపతి దర్శకుడు. అగ్ర నిర్మాత సి.అశ్వనీదత్ సమర్పణలో, పి.కిరణ్ నిర్మిస్తున్నారు. ప్రముఖ నటుడు వీకే నరేశ్ ఇందులో స్వాతంత్ర బాబు అనే పాత్రని పోషిస్తున్నారు. ఆ పాత్ర లుక్‌ని బుధవారం విడుదల చేశారు. నరేశ్ కెరీర్‌లో గుర్తుండిపోయే మరో మంచి పాత్ర ఇదని, ఆయన లుక్, నటన ప్రత్యేకంగా నిలుస్తాయని సినీ వర్గాలు చెప్పాయి. చిత్రీకరణ దశలో ఉన్న ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాల్ని త్వరలోనే తెలియజేస్తామని పేర్కొన్నాయి.

Eekalam News, printed and published by Devender Nukala, eekalam publications, printed at sunday printing press, h.no.361, bhagyalaxmi colony, medchal malkaj-giri, telangana 500054. Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149